నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 137 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 14-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

ఆధునికపు మనిషి అవివేకిగా తాను
తెలివియున్న గాని తెలియనట్లు
స్వార్థబుద్ధితోడ సకలమ్ము నాదంటు
నాశనమ్ము జేసు నవని సిరిని

మీ
విజయ్యప్రసాద్ నలువ్యాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

- మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం
- మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు

**ఇస్లామాబాద్, ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా..

-మిగతా 2 లో

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు



కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

**న్యూఢిల్లీ, ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా

-మిగతా 2 లో



## నా ప్రాణానికి ప్రమాదం..

- మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావిస్తూ పుణే కోర్టులో రాహుల్ గాంధీ పిటిషన్..!

**న్యూఢిల్లీ,**
వీర్ సావర్కర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలైంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తరపు న్యాయవాది పుణేలో ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఓట్ల చోరీ' అంశాన్ని బహిర్గతం చేసిన తర్వాత భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని పిటిషన్‌లో న్యాయవాది మిలింద్ పవార్ పేర్కొన్నారు. బీజేపీ నేత

-మిగతా 2 లో

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

- రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు
- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న



**హైదరాబాద్,**
తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం,

-మిగతా 2 లో

## తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

- కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ
- తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన




**న్యూఢిల్లీ, ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం

-మిగతా 2 లో



## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు..

### నెటిజన్ల విమర్శలు

**న్యూఢిల్లీ,**
వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ , కర్నల్ సోఫియా ఖురేషి వీళ్లు గుర్తున్నారా..? పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారతీయ సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని దేశం దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు ఈ మహిళా అధికారులు ఓ టీవీ షోలో కనిపించనున్నారు.బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా

-మిగతా 2 లో

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

- అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి
- కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం



**హైదరాబాద్,**
తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం

-మిగతా 2 లో




## కాళేశ్వరం జలాశయాలు నింపండి

- వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

**సిద్దిపేట, ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు

-మిగతా 2 లో

## టారిఫ్‌ల టెన్షన్ వేళ..

- వచ్చేనెల ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ..!



**న్యూఢిల్లీ, ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా అధిక టారిఫ్‌ల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల యూఎస్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల

-మిగతా 2 లో

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్,**
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ

-మిగతా 2 లో



# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి తరువాయి)

నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

(మొదటి తరువాయి)

మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## నా ప్రాణానికి ప్రమాదం..

(మొదటి తరువాయి)

ఆర్ఎన్ బిట్టు రాహుల్ గాంధీ 'ఉగ్రవాది' అని సంబోధించారు. మరో బీజేపీ నేత తర్వింద్ మార్వా సైతం బహిరంగంగానే బెదిరింపులకు దిగిన విషయాన్ని ప్రస్తావించారు.రాహుల్ గాంధీ సరిగ్గా నడుచుకోవాలని.. లేకపోతే ఆయనకు అమ్మమ్మకు పట్టిన గతేపడుతుందని హెచ్చరించారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సాత్యకి సావర్కర్, గాడ్సే కుటుంబాలతో ఉన్న సంబంధాన్ని సైతం ప్రస్తావించారు. ఫిర్యాదుదారుడి వంశపారంపర్యత, ప్రస్తుత రాజకీయ వాతావరణంతో ముడిపడి ఉన్న హింసాత్మక, రాజ్యాంగ వ్యతిరేక ధోరణులను దృష్టిలో ఉంచుకుని, వినాయక్ సావర్కర్ భావజాలాన్ని విశ్వసించే వ్యక్తుల వల్ల రాహుల్ గాంధీకి హాని జరుగవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ హత్యను ప్రస్తావరించారు. మహాత్మాగాంధీ హత్య కుట్ర ఫలితంగా జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ విచారణకు హాజరయ్యే సమయంలో భద్రత కల్పించాలని కోరారు. కేసు వివరాల్లోకి వెళితే.. 2023 మార్చిలో రాహుల్ గాంధీ లండన్‌లో చేసిన ప్రసంగం సావర్కర్‌ని అవమానించేలా ఉందంటూ సాత్యకి సావర్కర్ 2025 జనవరిలో పుణే కోర్టులో పరువు నష్టం కేసును వేశారు. సావర్కర్‌తో పాటు మరికొందరు కలిసి ఓ ముస్లిం వ్యక్తిని కొట్టడం ఆనందంగా భావించారని రాహుల్ తన ప్రసంగంలో పేర్కొన్నారంటూ సాత్యకి ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్ గౌవవానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. సావర్కర్ తన రచనల్లో అలాంటివేమీ పేర్కొనలేదన్నారు. ఐపీసీ సెక్షన్ 500 కింద రాహుల్‌ను దోషిగా నిర్ధారించాలని.. 377 సీఆర్పీసీ కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కేసును కోర్టు సెప్టెంబర్ 10న విచారించనున్నది.

## తెలంగాణ సర్కార్ కు సుప్రీం ప్రశంసలు

(మొదటి తరువాయి)

ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

(మొదటి తరువాయి)

మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవి

(మొదటి తరువాయి)



డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## టారిఫ్‌ల టెన్షన్ వేళ..

(మొదటి తరువాయి)



మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలువురు విదేశీ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ రిలీజ్ చేసింది. ఆ లిస్ట్‌లో భారత ప్రధాని మోదీ పేరు ఉంది. దీంతో ఆయన యూఎస్ పర్యటనకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు.

## కాళేశ్వరం జలాశయాలు నింపండి



(మొదటి తరువాయి)

ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత ముమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి తరువాయి)

భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## బిగ్‌బీ షోకి ఆపరేషన్ సిందూర్ మహిళా ఆఫీసర్లు..

(మొదటి తరువాయి)

వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి ప్రత్యేక ఎపిసోడ్‌కు మహిళా అధికారులను ఆహ్వానించారు. ఈ షోలో వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీతోపాటూ కమాండర్ ప్రేరణ డియోస్థలీ కూడా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమ అనుభవాలను బిగ్‌బీతో వారు పంచుకున్నారు. పూర్తి ఎపిసోడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న టెలికాస్ట్ కానుంది. అయితే, మహిళా ఆఫీసర్లు ఈ షోకు రావడంపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. పీఆర్ కోసం సాయుధ దళాలను ఉపయోగించుకుంటున్నారంటూ మండిపడుతున్నారు.పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. ఇక ల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు. కమాండర్ ప్రేరణ డియోస్థలీ.. గతేడాది భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండ్ బాధ్యతలు స్వీకరించారు. ఆ బాధ్యతలు చేపట్టిన మొదటి మహిళా అధికారిణిగా నిలిచారు.

# 2025 ఆగస్టు 14, గురువారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం, షష్ఠి తిథి

తిథి
షష్ఠి: ఆగస్టు 14 ఉదయం 04:23 నుండి
సాధిత టైమామిక్కి: 02:07 గంటల వరకు కొనసాగుతుంది
నక్షత్రం
రేవతి: ఆగస్టు 13 ఉదయం 10:32 నుండి 14 ఉదయం 09:05 వరకు
అశ్విని: ఆగస్టు 14 ఉదయం 09:06 నుండి ప్రారంభం
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 04:26 - 05:14
అభిజిత్ ముహూర్తం: 11:55 - 12:46 మధ్యాహ్నం
అమృతకాలం: 06:49 - 08:19 ఉదయం
అలాగే 00:51 -02:21 అర్ధరాత్రి
అశుభ సమయాలు
రాహుకాలం: 1:55 PM - 3:29 PM
యమగండం: 6:02 AM - 7:37 AM
దుర్ముహూర్తం: 10:14 - 11:05 AM 3:17 - 4:07 PM
వర్జ్యం: 3:51- 5:21AM

# ఉత్సహాంగా 'హర్ ఘర్ తిరంగ' ర్యాలీ






**యాచారం,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగ' ప్రచారంలో భాగంగా యాచారం మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు దేశభక్తిని జరుపుకుంటూ, ఈ ర్యాలీ .. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు, బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు తిరంగా ర్యాలీ కన్వీనర్ గోరిగే బీరప్ప ఆధ్వర్యంలో యాచారం ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి మండల కేంద్రం వరకు సాగిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థినులు, ప్రజలు 300 మందికి పైగా జాతీయ జెండాను చేతపట్టుకుని, దేశభక్తి నినాదాలు చేస్తూ, జాతీయ ఐక్యతను సమన్వయంతో ప్రదర్శించే కార్యక్రమంలో యాచారం మండల కేంద్రంలో కవాతు చేశారు. ఈసందర్భంగా జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ .... జాతీయ భావన పెంపే లక్ష్యంగా పల్లెలు, పట్టణాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు నేను ఇండియన్ అని చెప్పుకునే విధంగా యువత, విద్యార్థులను జాగృతం చేయడం తిరంగా ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పంద్రాగస్టు రోజున ప్రతి ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ జెండాలను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి అమర వీరుల త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ లో ఇద్దరు మహిళా ఉద్యోగులు ముష్కరు స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించారని కొనియాడారు. బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం, మండల మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ.. "ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ త్రివిధ దళాల సేవా గొప్పదనాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలి" అని పేర్కొన్నారు. ప్రజలందరూ దేశభక్తి, జాతీయ భావాలతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు గోగికర్ రమేష్ , బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్ , నందివనపర్తి మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్ , మాజి ఉపసర్పంచ్ లు పల్లపు నరేష్ మాధం జంగయ్య, ఉపాధ్యక్షులు పత్తి రాజు, గౌర లక్ష్మన్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపూరం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్,బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రంగా రెడ్డి, నారిమల్ల రమేష్, యువ మోర్చా నాయకులు వంగూరి సాయి, పల్లపు రవీందర్, బూర సందీప్, నితిన్ తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రహిల్స్ కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర

## సమస్యలపై అధికారులతో సమీక్ష



**ఆల్విన్ కాలనీ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించి పెండింగ్ పనులపై కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం కాలనీలో పాదయాత్ర నిర్వహించి, సమస్యలను జిహెచ్ఎంసి ఇంజినీరింగ్, జలమండలి, హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు.డ్రైనేజీ లైన్ తరచూ పొంగి ఓవర్‌ఫ్లో అవ్వడం, మ్యాన్‌హోల్స్‌లో మట్టి, పుడుకు పేరుకుపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి, మ్యాన్‌హోల్స్‌లో ప్లాస్టింగ్ చేసి శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హామీ ఇచ్చారు. "ఇప్పటికే కాలనీలో మౌలిక సదుపాయాలు అందించాం. మిగిలిన పనులు పూర్తిచేసి ఆదర్శవంతమైన కాలనిగా తీర్చిదిద్దుతాం" అని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకట్ నాయక్, రామారావు, నాగేందర్, కిషోర్, రమేష్, విఠల్, విజయ్, శ్రీశైలం, రాకేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ, హైడ్రా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీలగిరి ఎక్స్‌ప్రెస్ కథనంపై స్పందించిన సబితా



(నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎఫెక్ట్





ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం నేరమా..?

వరద నీటితో ముంచెత్తిన పెద్దపులి నాగారం ప్రాథమిక పాఠశాల

**మహేశ్వరం, ఆగస్టు 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాల ఇప్పుడు ఒక చెరువును తలపిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి 10 గంటల నుండి కురిసిన భారీ వర్షంతో సోమవారం ఉదయం వరకూ నీరు క్రమంగా పెరిగి పాఠశాలను చుట్టుముట్టింది. తరగతి గదులలోనే నిలువ నీరు చేరి విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు.ఇదే సమయంలో కరెంట్ తీగలు ఊడి నీటిలో పడిపోవడంతో ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని గ్రహించిన పాఠశాల యాజమాన్యం, అప్రమత్తమై విద్యుత్ సరఫరాను నిలిపివేయించి తీగలను పైకి కట్టించారు. పిల్లలకు ఏదైనా అనర్థం జరుగకముందే వారిని వెంటనే ఇంటికి పంపివేశారు. మంగళవారం కూడా నీటి ముప్పు కొనసాగుతుండటంతో తరగతులు నిలిపివేయక తప్పలేదు. "వాటర్‌లో నుంచే బాత్రూమ్‌కి వెళ్లాల్సి వస్తోంది. తరగతి గదుల్లో కూర్చున్నా దుస్తులు తడుస్తున్నాయి. ఇలాగే ఉంటే పాఠశాల ఎలా నడుస్తుంది?" అని యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఒకే స్వరంతో డిమాండ్ చేస్తున్నారు "రెండు రోజులుగా ఈ దృశ్యం చూస్తున్నాం. పాఠశాల చుట్టూ, లోపల నిలిచిన నీరు విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారేలోపే ఉన్నతాధికారులు కదలాలి. రాజకీయ నాయకులు కూడా మైక్ మీద మాటలు కాక, మైదానంలో చర్యలు చూపాలి." అధికారుల నిర్లక్ష్యం, నాయకుల విస్మరణతో ఈ చిన్నారుల విద్య కష్టకాలంలో పడింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం నేరమా ? లేక పేద పిల్లల ప్రాణాలు చవకా?

## స్కూల్ పరిస్థితులపై ఆగ్రహం

**మహేశ్వరం, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం నేరమా?" అనే నీలగిరి ఎక్స్‌ప్రెస్ కథనాన్ని చూసిన వెంటనే మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పెద్దపులి నాగారం గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించిన ఆమె, ఫర్నిచర్ ఉన్నప్పటికీ నేలపై కూర్చోబెట్టడం, స్కూల్ ఆవరణలో వర్షపు నీరు నిలవడం వంటి అంశాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ప్రిన్సిపల్‌ను మందలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బందారు లింగంను ఆదేశించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించాం. నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాం" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ డి. వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ. రాజు నాయక్, సీనియర్ నాయకులు పి. సుధాకర్ రెడ్డి, డి. శ్రీనివాస్, ఎం. నవీన్, జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగం, డైరెక్టర్ కే. ప్రభాకర్, టీ. రవీందర్, లతీఫ్ ఖాన్, ఎం. రాఘవేందర్ రెడ్డి, శివ, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ కోసం స్థల పరిశీలన

## - హైదర్‌నగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



**హైదర్‌నగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ ఫేజ్ –3 కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, ఎమ్మెల్యే సహకారంతో ఓపెన్ జిమ్ శాంక్షన్ అయిన నేపథ్యంలో ఈ స్థల పరిశీలన జరిగింది. "పనులను త్వరితగతిన ప్రారంభించి, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తాం. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం" అని కార్పొరేటర్ పేర్కొన్నారు. డివిజన్‌లో అత్యవసరంగా ఉన్న ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తామని హామీ ఇచ్చారు. "హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వరంగల్, ఆగస్టు 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నూతన వధూవరులను కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు.బుధవారం అంబాల రోడ్, పిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన తిప్పని రజిత – సాంబయ్య దంపతుల ఏకైక కుమార్తె సాహితి– అనిల్ వివాహానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం
హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, రవి, నాగరాజు, సంపత్, సుధాకర్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, పింగళి రమేష్ రెడ్డి, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీలు





**ఆమనగల్లు, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీల కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమనగల్లు సివిల్ కోర్టు న్యాయమూర్తి స్వరూప కాటం పోటీలను ప్రారంభించారు. "క్రీడలతో శరీర, మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో అవసరం" అని ఆమె పేర్కొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, సూపరింటెంట్ మురళీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మల్లేష్, న్యాయవాదులు గణేష్ గౌడ్, మల్లేష్, సంతోష్, దేవేందర్, మధు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి పంచాయతీ భవన ప్రారంభం

### - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శంకరపట్నం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని, ఈ భవనం రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించబడిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ఇతర గ్రామాలకు కూడా త్వరలోనే కొత్త భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం శంకరపట్నం రైతు వేదిక భవనంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 17వ విడుతలో 52 మందికి 13,42,500, 18వ విడుతలో 57 మందికి 15,38,000 ఆర్థిక సహాయం మంజూరై, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో జి. కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ నేతలు కవ్వ పద్మ, సిహెచ్ పద్మ, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారి తిరుపతి, ఎగ్గని రమేశ్, ఖాజా మొహినుద్దీన్, బి. శ్రీనివాస్ రెడ్డి, గొట్టె మధు, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 17న దేవరకొండలో చేయూత పెన్షన్ దారుల మహాసభ

### హాజరుకానున్న మంద కృష్ణ



**దేవరకొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చేయూత పెన్షన్ల పెంపు డిమాండ్‌తో ఆగస్టు 17న దేవరకొండ పట్టణంలో మహాసభ నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ ప్రకటించింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. "వికలాంగులకు 6 వేలు, ఇతరులకు 4 వేలు పెన్షన్ ఇవ్వాలన్న హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదు" అని నేతలు విమర్శించారు.

## మాట ఇచ్చి నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షాద్నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనుల కోసం బార్ అసోసియేషన్ వినతిపత్రం అందించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోర్టు ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ సాధారణ నిధుల నుంచి 10 లక్షలు కేటాయించారు. బుధవారం ఆయన స్వయంగా స్థానిక నాయకులు, బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. "ప్రజల అవసరాలపై స్పందించడమే ప్రజాప్రతినిధిగా నా బాధ్యత" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, రాజేందర్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాజు నాయిక్, న్యాయవాదులు పెబ్బే శ్రీశైలం, చంద్రశేఖర్ యాదవ్, చెట్ల శంకర్, చిన్న స్వామి, నరేంద్రనాథ్, రూప్ సింగ్, మణికంఠ, గంగమోని సత్తయ్య, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పంబాల, పర్వతాలును సన్మానించిన ఎమ్మెల్యే



**దేవరకొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో "పంబ ప్రదర్శన కళ – సాహిత్య, సాంస్కృతిక, సామాజిక అంశాల అధ్యయనం" అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తి చేసి, ఇటీవల తన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించిన పంబాల పర్వతాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ పంబాల పర్వతాలకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ జానపద కళలపై, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడి, అనాదరణకు గురైన సమూహాలపై జరిగే ఇలాంటి పరిశోధనలు భవిష్యత్తు తరాలకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చేరవేస్తాయని అన్నారు. పర్వతాలు కృషి మరింత విస్తరించి, ఇతర పీడిత వర్గాల సాహిత్య, కళా చరిత్రలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక, త్వరలోనే పంబాల పర్వతాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పర్వతాలు నుంచి పరిశోధనలు, పబ్లికేషన్లు, పుస్తకాల రూపంలో వెలువడి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధనలో మార్గదర్శకంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

## రాయపోల్ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి కన్నుమూత



**ఇబ్రహింపట్నం, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాయపోల్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు గోదల లక్ష్మారెడ్డి బుధవారం సాయంత్రం అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1988 నుంచి 1995 వరకు ఏడు సంవత్సరాల పాటు రాయపోల్ సర్పంచ్‌గా సేవలందించిన ఆయన, మొదట కాంగ్రెస్ పార్టీలో పనిచేసి అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. ప్రజల కోసం ఎచ్చుతచ్చులు లేకుండా పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. లక్ష్మారెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ్ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు సంతాపం తెలిపారు. గురువారం ఉదయం స్వగ్రామం రాయపోల్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## "చనిపోక ముందే అవయవదానం చేయాలనేవాడు నా కొడుకు"

**జగిత్యాల, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎండపల్లి మండలం గొడిసెలపేటకు చెందిన ముస్కు రాజేందర్ రెడ్డి (32) ఈ ఏడాది ఫిబ్రవరిలో అనారోగ్యంతో బ్రెయిన్‌డెడ్ అయ్యాడు. కుటుంబ సభ్యులు అతడి అవయవాలను స్వచ్ఛందంగా దానం చేసి, పలువురు బాధితులకు జీవనదానం చేశారు. "బతికున్నప్పుడే చనిపోయిన తర్వాత అవయవదానం చేస్తే ఎంతో మందికి మేలు జరుగుతుందని మా కొడుకు తరచూ చెప్పేవాడు" అని తల్లి బుధవ్వ కన్నీటి పర్యంతమై తెలిపింది. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా రాజేందర్ రెడ్డి చేసిన మానవతా సేవకు పలువురు నివాళులు అర్పించారు.

## బడంగ్‌పేట్‌లో హర్ ఘర్ తిరంగా

### – బీజేపీ నేతలతో దేశభక్తి సందడి



**మహేశ్వరం, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాలతో "భారత్ మాతాకీ జై" నినాదాలు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ"ప్రతి ఇంటిలో జాతీయ పతాకం ఎగురవేయడం ద్వారా దేశం పట్ల గౌరవం, ఐక్యత, సమగ్రతను ప్రతిబింబించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈఓ మల్కా యశస్వి, బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకులపై కుట్రలు హర్షణీయమా?

### – పాండురంగా రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన కోదండరామ్ వంటి నాయకుడిపై కుట్రలు, కుతంత్రాలు చేయడం బాధాకరం" అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి విమర్శించారు. కందుకూరు మండలంలో బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, "మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష, అరవై ఏళ్ల నిరీక్షణకు ప్రతీకగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 'జై తెలంగాణ' నినాదంతో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన కోదండరామ్‌ను పరిపాలనలో భాగస్వామ్యం కాకుండా చేయడం బీఆర్ఎస్ కుట్రలే" అని ఆరోపించారు. 'సకల జనుల సమ్మె, సాగరహారం వంటి ఉద్యమాలతో తెలంగాణ సాధనకు బీజం వేసిన నాయకుడిపై అక్కసు చూపడం, ఆత్మగౌరవాన్ని అవహేళన చేయడం ప్రజలు సహించరు. తెలంగాణ పరిపాలన ఆత్మగౌరవ ప్రతీకగా కొనసాగాలి" అని పాండురంగా రెడ్డి పేర్కొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీకి 78.34 కోట్లు

### – సీఎం, మంత్రికి కృతజ్ఞతలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీకి మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం 78.34 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "గత ప్రభుత్వంలో దుండిగల్ అభివృద్ధికి దూరంగా ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి బస్తీకి మౌలిక సదుపాయాలు అందించేందుకు నిధులు కేటాయించడం ప్రజలకు గొప్ప వరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజ్గిరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సాదు యాదవ్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాన్ని స్వచ్ఛమైన నీటితో శుద్ధి చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని 63వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ రెడ్డేడ్డి శ్రీనివాస్ (బాలు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి పాల్గొన్నారు. పబ్బల్ల ఆంజనేయులు, వోల్లెం సంజీవ్ కుమార్, దయ్యాల అశోక్ కుమార్, పెద్దల సాయికుమార్, దయ్యాల సంజీవ్ కుమార్, నేరెళ్ల దశరథం, 63వ డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షరీఫ్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**వంగూరు, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నేత ఎండీ షరీఫ్ ఖాన్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**అమ్రాబాద్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, "ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసి దేశభక్తిని చాటాలి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసేందుకు ఈ ఉద్యమం ప్రధాని మోదీ ప్రవేశపెట్టారు" అని పేర్కొన్నారు. ర్యాలీలో ఎలిజాల శరత్, లోకేష్, సాయి, భరత్, గోపి, మల్లేష్, శంకర్, అభిరామ్, అజయ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**పదర, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దర్శించుకున్నారు .ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, దేవస్థాన సమస్యలను ఆలయ కమిటీతో చర్చించారు. "ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తాను" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేఎం నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"మోదీ జీ నాయకత్వంలో ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా ఉద్యమం దేశ ఐక్యత, దేశభక్తి భావనను బలపరిచే ప్రజా ఉద్యమంగా మారింది. ఇది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని గుర్తు చేస్తుంది. ప్రతి భారతీయుడు ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఈ ఉత్సవంలో భాగస్వాములవ్వాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట్ అశోక్, చెట్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్, ప్రశాంత్ ముదిరాజ్, మల్చలం మురళి, బోయ కుర్మయ్య, గజ్జల ప్రవీణ్, రమేష్, సాయి, రాము, శివశంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ముంపు నివారణపై సూచనలు చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలను మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తాత్కాలికంగా ముంపు నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.

## మహనీయుల విగ్రహాలకు శుద్ధి

– మాజీ మేయర్ సునీల్ రావు



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు జ్యోతిరావు పూలే, భగత్ సింగ్ విగ్రహాలకు శుద్ధి, అలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోఠి రాంపూర్ బైపాస్, భగత్ నగర్ చౌరస్తాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌ది ఫామ్‌హౌస్ పాలన

కాంగ్రెస్‌ది ప్రజా పాలన: ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**నల్లగొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"జగదీష్ రెడ్డి 10 ఏళ్ల మంత్రిగా జిల్లాకు శూన్య అభివృద్ధి చేశాడు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన, కాంగ్రెస్‌ది ప్రజా పాలన" అని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. నల్లగొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పథకాలు అమలు చేస్తోంది. మేం చేసిన అభివృద్ధిపై, మీరు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధం" అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో తిరంగా యాత్ర ర్యాలీ పాల్గొన్న బిజెపి నాయకులు



**నల్లగొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధాని మోదీ పిలుపు మేరకు నల్గొండలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ప్రకాశం బజార్ లోని మైసయ్య విగ్రహం మీదుగా క్లాక్ టవర్ వరకు సాగింది. దేశభక్తిని చాటిచెప్పిన ఈ కార్యక్రమంలో గువ్వల బాలరాజు,జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి , పిల్లి రామరాజు,ముఖ్య అతిథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలవాలి: రవీందర్ యాదవ్



**హైదరాబాద్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్‌లో భారీ వర్షాలతో జలమయమైన ప్రాంతాల్లో బాధితులకు సహాయం అందించాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు."కేటీఆర్ స్ఫూర్తితో గులాబీ శ్రేణులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తీర్చడంలో విఫలమైంది. రాజకీయాలకు అతీతంగా బాధితులకు అండగా నిలుద్దాం" అని ఆయన పేర్కొన్నారు.

## బాగు అంబర్పేట్ లో తిరంగా...



**అంబర్పేట్,ఆగస్టు13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా బాగ్ అంబర్పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పి.నాగరాజు చారి ఆధ్వర్యంలో దేశ స్వతంత్రం కోసం పాటుపడినటువంటి మహనీయుల విగ్రహాలని శుద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా డీడీ కాలనీలో ఉన్న కీ.శే.దుర్గాబాయి దేశ్ముఖ విగ్రహాన్ని మరియు భారత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని జలంతో శుద్ధి చేసి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, కృష్ణ గౌడ్, ఏడెల్లి అజయ్ కుమార్, ఈఎస్.ధనంజయ, అచ్చిని రమేష్, చుక్క జగన్, పి.గోవర్ధన్ రెడ్డి, కెంచె చంద్రశేఖర్, నారన్ దత్తు, కనకమహాలక్ష్మి, ఎడెల్లి బాలు, యోగేష్ గౌడ్, షరీఫ్ బాయ్, ఆంజనేయులు, దండు భాస్కర్ రావు, ప్రవీణ్ కుమార్, రామ్ రెడ్డి,విజయ శేఖర్, వంగూరీ సుధాకర్, శివకుమార్, శ్రీనివాస్, సురేష్ గౌడ్, రాజు, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల విధానంపై ట్రస్మా హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
2025 -26 విద్యా సంవత్సరం నుండి పదో తరగతి పరీక్షలు 80:20 విధానంలో కొనసాగించనున్న ప్రభుత్వ నిర్ణయాన్ని ట్రస్మా స్వాగతించింది."బాహ్య, అంతర్గత మూల్యాంకన సమన్వయంతో విద్యార్థుల ఒత్తిడి తగ్గుతుంది. ఇది సమగ్ర విద్యకు దోహదం చేస్తుంది" అని రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్ పేర్కొన్నారు. ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ట్రస్మా కృతజ్ఞతలు తెలిపింది.

## యువత క్రీడల్లో రాణించాలి



**దేవరకొండ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
యువత క్రీడారంగంలో రాణించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. నేపాల్ దేశంలో జరిగిన ఇండియా వర్సెస్ నేపాల్ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్లో ఇండియా అండర్ 19 క్రికెట్ టీం విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి నల్గొండ జిల్లా డిండి మండలం వావిల్ కోల్ పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్నటువంటి క్రికెటర్ వెంకటేష్ ను దేవరకొండ ఎమ్మెల్యే శాలువతో అభినందించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, తెలంగాణ మాదిగ సైన్యం రాష్ట్ర అధ్యక్షులు కత్తుల రవన్న మాదిగ, నాయకులు జుట్టు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నా పోస్టర్ ను విడుదల చేసిన కాళం నారాయణ రెడ్డి



**నల్లగొండ ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈరోజు పిఆర్టియు భవన్ నల్లగొండ నందు సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న తలపెట్టిన మహా ధర్నా పోస్టర్ ను నల్లగొండ జిల్లా అధ్యక్షులు కాళం నారాయణ రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి గారు, టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు తిరందాసు సత్తయ్య, పంచాయతీరాజ్ మాస పత్రిక సబ్ ఎడిటర్ వెంకట్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు బిక్షం గౌడ్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కాళం నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ మెమో నెం. 57, 58 అనుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలి. సిపిఎస్ విధానము ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింది. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా పి ఆర్ టి యు టి -ఎస్ సంఘం నిర్ణయం మేరకు ఇందిరా పార్కు వద్ద మహాధర్నా విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కళావతి, మారం. వెంకట్ రెడ్డి, కొల్లు. శ్రీనివాసరెడ్డి, నామిరెడ్డి వెంకటరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఓగోటి శంకర్, యూసుఫ్ పాషా, గౌస్ మొయిద్దీన్, మంత్రాల సురేందర్ రెడ్డి, వలి భాష,, అబ్బ గోని నాగయ్య, మహమ్మద్ ఫరీద్ , కందిమల్ల కృష్ణారెడ్డి, కంచర్ల తిరుమల్ రెడ్డి, వెంకటరమణ, గుర్రం రవి, అజ్మత్ అలీ,చింతకాయల పుల్లయ్య, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, రవి శంకర్ జిల్లాలోని రాష్ట్ర, జిల్లా మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో గుర్తు తెలియని మృతదేహం



**నల్గొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నల్గొండ క్లాక్‌టవర్ సమీపంలో 45 -50 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు నల్గొండ 1 టౌన్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

**ఫోన్ నెంబర్లు:**
87126 70141,80968 49380

## బిఎడ్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని డిటి కి వినతి



**దేవరకొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని బి ఎడ్ కళాశాలలు సిండికేటుగా ఏర్పడి బిఎడ్ కౌన్సిలింగ్ ద్వారా వచ్చిన మొదటి సంవత్సరం విదార్థుల నుండి మొదటి సంవత్సరం ట్యూషన్ ఫీ 28000 రూపాయలు చెల్లిస్తేనే అడ్మిషన్ చేసుకుంటామని లేదంటే అడ్మిషన్ ఇవ్వమని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిబంధనలకు విరుధంగా వ్యవహరిస్తున్న చిన్మయి చంద్రమతి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు దేవరకొండ పరిధిలోని మిగతా సిండికేట్ కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఆర్డిఓకార్యాలయంలోని డీటీ కి వినతి పత్రం ఇచ్చిన ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టర్ సిసిని చెరవాణి ద్వారా సమాచారంఅందించడం జరిగింది ఈ కార్యక్రమంలో, డా.పంబల పర్వతాలు కాలే ప్రవీణ్, రామకృష్ణ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

పాల్గొన్న ఎంపీ ఈటల



**మల్కాజిగిరి, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఘట్కేసర్ రూరల్ మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని, "దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగాలను గుర్తు చేసుకోవాలి. మూడు రంగుల జెండా మన ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు.ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు విక్రమ్ రెడ్డి, మైపాల్ రెడ్డి, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్లలో చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

-అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు
-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి



**మంచాల,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రతీ పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు బుధవారం ఆరుట్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు బొద్రమోని రజితసుధాకర్ తన ఇంటికి స్లాబ్ వేయడం జరిగింది ఈ సందర్బంగా ఆరుట్ల లోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు వేగంగా ఇండ్ల నిర్మాణాలు చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి మాజీ ఎంపిటీసీ కావలి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ , కంబాలపల్లి బుగ్గరాములు , మార లక్ష్మణ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దాసరమోని రమేష్ , నాయకులు మార సురేష్ , అంతటి రాజు గౌడ్, తలారీ కృష్ణ , భాస్కర్ , రైనా. చెనమోని శంకర్ , చీరాల జంగయ్య, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు

- ప్రజాస్వామ్యానికి గట్టి బలప్రదానం
-నందిమల్ల అశోక్



**వనపర్తి,ఆగస్టు 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగానికి అనుగుణంగా బాధ్యతలు నిర్వహించాల్సిన అవసరాన్ని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టంచేసిందని బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పేర్కొన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నామినేట్ చేసిన దాసోజు శ్రావణ్, సత్యనారాయణ అభ్యర్థిత్వాలను తిరస్కరించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన బీజేపీ గవర్నర్ తమిళసైను కోర్టు తప్పుబట్టిందని, తదుపరి తీర్పు వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని ఆదేశించినట్లు గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ కోదండరాం, అలీఖాన్‌లను నామినేట్ చేయడం తగదని, వారి సభ్యత్వాన్ని సుప్రీం కోర్టు రద్దు చేయడం ప్రస్తుత ప్రభుత్వానికి "చెంపపెట్టు" లాంటిదని ఆయన అన్నారు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై పదవుల కోసం దుష్ప్రచారం చేసిన కోదండరాంలకు తగిన శాస్తి జరిగిందని వ్యాఖ్యానించారు. ఈ తీర్పుతో ఎంతటి పెద్దలు అయినా న్యాయస్థానం ముందు తలవంచక తప్పదని, త్వరలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కూడా ఇలాంటి తీర్పు రావడం ఖాయమని అశోక్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

--ఎస్పీ శరత్ చంద్ర







**నల్లగొండ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నషా ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, "విద్యార్థి దశలో డ్రగ్స్ మాయలో పడితే జీవితం వృథా అవుతుంది. యువతను రక్షించేందుకు సమాజం ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాల ఐటీ హబ్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన నరేష్ కళ్ళు సజీవం

-భీష్మ చారి




**ఎలిగేడు, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తీగల నరేష్ నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరికి చూపు ప్రసాదించారని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి తెలిపారు. బుధవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ, "అవయవ దానం ద్వారా మరణానంతరం కూడా జీవం ప్రసాదించవచ్చు. ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి పట్టణంలో వర్షాల ప్రభావాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

-ఎమ్మెల్యే బాలు నాయక్.



**కొండ మల్లేపల్లి, ఆగస్టు 13, (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మల్లేపల్లి పట్టణంలో పలు ప్రాంతాలు నీటమునిగిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, బుధవారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని ముంపుప్రభావిత ప్రాంతాలను పర్యటించి, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటగా అధికారులు, పంచాయతీ సిబ్బందితో సమావేశమై, వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలపై సమగ్ర నివేదికను కోరారు. పట్టణంలోని తక్కువ భూభాగాలు, ప్రధాన రహదారులు, కాలనీలలో నిల్వ నీటిని తక్షణమే తొలగించేందుకు సూచించారు. అలాగే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి కాల్వలను శుభ్రపరచడం, తాత్కాలిక పంపులు అమర్చడం, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్న బాలు నాయక్ సహాయక చర్యలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, తక్షణ సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో టిపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, , స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ఇంజినీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీమాత పోచమ్మ బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో శ్రీమాత పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మరియు బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పట్టణ అధ్యక్షుడు భావాండ్ల మధు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి నరసింహ, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ కౌన్సిలర్లు నూనె యాదమ్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుమ్మకొండ రాజు, తాళ్ల సురేష్ గౌడ్, రవి, వంశీ, కేశవులు, వాహేద్, ఖాదర్, గుండియా నాయక్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శికి ఘన సన్మానం



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన దామరకొండ సంతోష్ పటేల్‌ను ముప్పిడి సునీల్ ఆధ్వర్యంలో మంకమ్మతోట మున్నూరు కాపు సంఘం ఘనంగా సన్మానించింది. శాలువా కప్పి, సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కొట్టే చంద్రశేఖర్, కోశాధికారి ఎన్నం దేవేందర్, పల్లె రామచంద్రం, జొన్నలగడ్డ అశోక్ కుమార్, మంగు నరసింహాద్రి, కటకం రాములు, గుర్రాల వెంకటరమణ, కంటే శంకర్, కూరగాయల తిరుపతి, కొత్త శ్రీధర్, జక్కుల మధు, చల్ల కరుణాకర్, నరాల హరికృష్ణ, కంజర్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల శుద్ధితో దేశభక్తి సందేశం

**-బీజేపీ నేతలు**



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిరంగా అభియాన్‌లో భాగంగా బీజేపీ నార్త్ జోన్ నేత ఏన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్‌లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం, అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మాట్లాడుతూ, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. "ఆపరేషన్ సింధూర్ దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేసింది. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రజలతో కలిసి తిరంగా యాత్రలు నిర్వహించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, వెన్నం శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జయశ్రీ కి ఘన స్వాగతం



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిద్దిపేట జిల్లా ఆడిట్ ఆఫీసర్, టీజీవో జిల్లా కార్యదర్శి ఏ. జయశ్రీ కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా టీఎన్జీవో భవన్‌కు విచ్చేశారు. జిల్లా జేఏసీ చైర్మన్ & టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి శాలువా కప్పి, బోకే అందించి ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలపై జరిగిన చర్చలో, కరీంనగర్ ఆడిట్ విభాగ ఉద్యోగుల యోగక్షేమాలపై జయశ్రీ మేడమ్ ఆప్యాయంగా స్పందించి, అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు ఏవి రాజేశ్వరరావు, పవన్ శంకర్, చిరంజీవి, సచితు వెంకట్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకర్, ఆడిట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినాన అవయవ దానానికి అంగీకారం

**- కొండపర్తి భారతమ్మ**




**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా, కరీంనగర్ ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొండపర్తి భారతమ్మ (51) తన జన్మదినాన అవయవ, శరీర దానానికి అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌ను సంప్రదించి, సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ పట్టణ కన్వీనర్ కనకయ్య అభినందన పత్రం, ఐడీ కార్డు అందజేశారు. భారతమ్మ గారి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సలహాదారులు తాడూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, డా. మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు తదితరులు అభినందనలు తెలిపారు.

## అహల్యాబాయి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**కడారి అయిలన్న కురుమ**



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మధ్య భారత మహారాణి అహల్యాబాయి హెూల్కర్ 230వ వర్ధంతిని కరీంనగర్ జిల్లా కురుమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు కడారి అయిలన్న కురుమ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిలన్న కురుమ మాట్లాడుతూ, అహల్యాబాయి తన 30 ఏళ్ల పరిపాలనలో 108 శివలింగాలు, 157 దేవాలయాలు నిర్మించి, ధార్మిక సేవలతో పాటు ప్రజా సంక్షేమానికి అంకితమయ్యారని పేర్కొన్నారు. ఆమె జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. 1725 మే 31న సామాన్య దన్గర్ కుటుంబంలో జన్మించిన అహల్యాబాయి, తన సేవా గుణంతో మహారాణిగా ఎదిగి, దేశ ప్రజల పాలనను శివలింగం సాక్షిగా నడిపిన ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో చిగుర్ల శ్రీనివాస్, మేకల నర్సయ్య, ఈరల్ల విజయ్ కుమార్, ఎల్కపెల్లి రమేశ్, గుంట రవిందర్, ముట్టె సతీష్, కర్రె శ్రీనివాస్, పబ్బల్ల కోటి, ఒల్లెం సంజీవ్, దయ్యాల అశోక్, పబ్బల్ల హనుమంతు, ఎల్కపెల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భగవంతుని ఆరాధన

**-అభయ ఆంజనేయస్వామికి ఘన స్వాగతం పలికిన తంగడపల్లి గ్రామస్తులు**



**చేవెళ్ల, ఆగస్టు 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీ త్రిదండి అహెూబిల రామానుజ జి ఆర్ స్వామి వారి ఆధ్వర్యంలో నేటి నుండి 18 వ తారీకు వరకు ఈ మహెూత్సవ కార్యక్రమం జరుగుతాయి.. మొదటి రోజు విగ్రహాలను మరియు ధ్వజ స్తంభాన్ని గ్రామంలో కళాకారుల బృందాలతో కేరళ వాయిద్యాలతో ఆటపాటలు తో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ఊరేగించారు. మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, రాములు గౌడ్ మాట్లాడుతూ. కేశవ ఆరాధన,పుణ్య ఆవచనం,రక్షబంధ అంకురారోపణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం రోజున మూల మంత్రాలతో హెూమ గుండాలను ఏర్పాటు చేసి జలదివనం పుణ్యా హారతి లాంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి భక్తులందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి. ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఎస్ఆర్ఆర్‌లో ఎం.ఏ. ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు వీడ్కోలు



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎం.ఏ. ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారి సురేందర్ రెడ్డి, విభాగ ఇన్‌చార్జ్ కనపర్తి సుధాకర్, ముఖ్య అతిథి డాక్టర్ పురుషోత్తం, అధ్యాపకులు శ్రీనివాస్, నాగయ్య, రవీందర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి మహిళా భాగస్వామురాలిగా ఉండాలి




**రామగుండం, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వన మహెూత్సవంలో ప్రతి మహిళా భాగస్వామురాలిగా ఉండాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వశక్తి మహిళలతో నిర్వహించిన సభలో మాట్లాడుతూ, మొక్కల సంరక్షణ బాధ్యత మహిళా సంఘాలకే అప్పగిస్తే అవినీతి తావు ఉండదని, కుటుంబ సభ్యుల పేర్లపై మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేయాలని సూచించారు. స్వశక్తి మహిళలకు వ్యాపార యూనిట్లు, బస్సులు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తూ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రామగుండంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాల వల్ల తలెత్తే ఇబ్బందులను ప్రజలు సహనంతో ఎదుర్కోవాలని కోరారు. మహిళలను మహాలక్ష్ములుగా గౌరవిస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, గోదావరిఖని డిపో బస్సుల్లో ఏడాదిలో 3.5 కోట్ల మంది ప్రయాణించారని వివరించారు. కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ, ఈ ఏడాది 4,80,000 మొక్కలు నాటే లక్ష్యంగా, 1,92,000 మొక్కలు ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నర్సరీల ద్వారా మొక్కల సరఫరా జరుగుతుందని, మెప్మా ద్వారా పెరుగుతున్న తీరును రికార్డు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం మల్కాపూర్ శివారులో రూ.83 లక్షల అంచనా వ్యయంతో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్ట్ షెడ్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఇంజనీర్లు, కార్పొరేటర్లు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## మందమర్రిలో కార్మెల్ డిగ్రీ కళాశాల ప్రారంభించిన మంత్రి వివేక్



**మందమర్రి, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మందమర్రిలో ఏర్పాటు చేసిన కార్మెల్ నూతన డిగ్రీ కళాశాలను రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ఘనంగా ప్రారంభించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు, బోధన సిబ్బంది మంత్రి గారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "కళాశాల ప్రారంభం ద్వారా స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు పెరుగుతాయి. పట్టణాలతో పాటు పల్లె ప్రాంతాల్లో విద్యా సదుపాయాలు విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యుల కోసం ఉల్లాస్ శిక్షణ




**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ రూరల్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ నగునూరులో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఒకరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ శిక్షణ చేపట్టారు. 2027 నాటికి దేశం, రాష్ట్రం అక్షరాస్యతలో ముందంజలో ఉండాలని మండల విద్యాధికారి రవీందర్ తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యావంతులుగా మారేలా ఉల్లాస్ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ బుర్ర నాగరాజు, రవి ప్రసాద్ ఉపాధ్యాయులకు, మహిళా మండలి సభ్యులకు శిక్షణ ఇచ్చారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి: కలెక్టర్



**మంచిర్యాల, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. వరద ప్రాంతాలకు వెళ్లకూడదని, శిథిల గృహాల్లో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. తక్షణ సహాయం కోసం నస్పూర్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ (ఫోన్: 08736-250501) ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు పూర్తిగా అందుబాటులో ఉన్నారని తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

## - కలెక్టర్ పమేలా



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. మాధక ద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. "డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని కలెక్టర్ సూచించారు. కాన్షియెన్స్ క్లబ్బులు చురుకుగా పనిచేయాలన్నారు. అనంతరం నషా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, సంక్షేమ అధికారి సరస్వతి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలలపై ప్రతిజ్ఞ



**దేవరకొండ,ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ జిల్లా డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో బుధవారం నాడు డిండి పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల చేత ఎస్సై బాలక్రిష్ణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని వారి ఉజ్వల భవిష్యత్తును ఉన్నత రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, బిచ్చయ్య, రమ, సుశీల, శ్రీలత కోదండ రామారావు, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, సోమయ్య, చెన్నయ్య, రమేష్, రాజు, విజయ్, శ్రీను శ్రీలత, జ్యోతి ,రుంషా, పిడి రవి, ధనలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్‌లో నేతాజీ విగ్రహ శుద్ధి



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఘర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా ఈస్ట్ జోన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో తోట సాగర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని నీటితో శుద్ధి చేసి ఘనంగా స్మరించారు. కార్యక్రమానికి ఈస్ట్ జోన్ బీజేపీ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంజిరెడ్డి, ఊసుకమల్ల సంజీవ్, బాసబత్తుల మహేష్, తోట అనిల్, రవీందర్, హరీష్, రవి, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం బోధనతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది: కలెక్టర్ పమేలా



**కొత్తపల్లి, ఆగస్టు 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తపల్లి మండలంలోని ఎలగందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం బోధించి, పదాల రాతలో మెళకువలు వివరించారు. విద్యార్థులు కఠినమైన అంశాలను నేర్చుకునేలా బుధవారం బోధన ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి బుధవారం ప్రతి తరగతిలో ఒక గంట బోధన నిర్వహించాలని, విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్ పరిశీలించి మొక్కలు నాటారు. విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. అదే రోజు ఎలగందుల పల్లె దవాఖానను కలెక్టర్ సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ పరీక్షల రిజిస్టర్‌ను పరిశీలించి, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

# వరద ప్రాంతాల పరిశీలన

## - ముంపు నివారణపై సమీక్ష



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి పరిశీలించారు. జగిత్యాల రోడ్, వన్ టౌన్ ప్రాంతాల్లో ప్రధాన నాళాలు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించి, ముంపు నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ముంపు సమస్య పరిష్కారానికి డ్రైనేజీల నిర్మాణం, నాలాల ఎత్తు పెంపు, అసంపూర్తి కల్వర్టుల పూర్తి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల రోడ్డులో మంజూరైన ప్రధాన నాళా నిర్మాణాన్ని ప్రారంభించాలని, వన్ టౌన్ వద్ద పునర్నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రధాన నాలాలోని పూడికను తొలగించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన అధికారులు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాదకద్రవ్య దుర్వినియోగంపై సామూహిక అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. చీఫ్ సెక్రటరీ సూచనల మేరకు, ఉదయం 11:30 గంటలకు డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. 'దుర్వినియోగం లేని సమాజ నిర్మాణానికి ఇది ఐక్య నిబద్ధతకు చిహ్నం" అని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సనా జవేరియా, డాక్టర్ నిక్కత్, డెమో రాజగోపాల్, సూపరింటెండెంట్లు రామచంద్రం, స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వరుస దొంగతనాల ముఠా అరెస్ట్

## - ఆన్‌లైన్ బెట్టింగ్ బానిసలుగా యువకులు




**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో వరుస దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. మానకొండూర్, కేశవపట్నం, గంగాధర, రామడుగు మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, బంగారం, వెండి, నగదు, వస్త్రాలు, ఇత్తడి పాత్రలు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్‌కు చెందిన అన్నదమ్ములు టేకు గంగ సాయిలు, భూమయ్యలు కూలీ పనులతో జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడ్డారని సీపీ గౌష్ ఆలం తెలిపారు. నిర్మల్‌కు చెందిన ఉప్పుల వేణు సహకారంతో దొంగసొత్తును మహారాష్ట్రకు చెందిన ఎక్నాత్ శేల్కేకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇక కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానందపురిలో రెండు అపార్ట్‌మెంట్లలో జరిగిన చోరీ కేసును కూడా పోలీసులు ఛేదించారు. 32 తులాల బంగారం చోరీకి పాల్పడిన దినేష్ రాజ్ పురోహిత్ ఏ ఠాకూర్ జగన్ సింగ్, కొత్తోజు సందీప్ చారి అనే ఇద్దరు అంతర్ జిల్లా నిందితులను అరెస్ట్ చేశారు. వీరిపై పీడీ యాక్ట్ నమోదు కాగా, ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో డబ్బులు పోగొట్టుకుని అప్పుల బారిన పడి దొంగతనాలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. నిందితులు బంగారం కుదువబెట్టి ఖరీదైన బైక్ కొనుగోలు చేయగా, ట్రాఫిక్ పోలీసులు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులను చాకచక్యంగా ఛేదించిన పోలీసు బృందాన్ని సీపీ అభినందించారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, అలాంటి అలవాట్లు జీవితాలను నాశనం చేస్తాయని గౌష్ ఆలం హెచ్చరించారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

## సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్ లేని సమాజమే తమ లక్ష్యమని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు విజయకుమార్, శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్ జి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో మహిళను కాపాడిన లేక్ పోలీసులు




**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లోయర్ మానేరు డ్యామ్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను లేక్ ఔట్ పోస్ట్ హెూంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ సమయస్ఫూర్తితో కాపాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన మల్యాల రాజేశ్వరి భూ సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించారు. హఫీజ్ బేగ్ ఆమెను వెంటనే ఆపి, లేక్ పోలీస్ ఔట్ పోస్ట్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆమెపై చందుర్తి పోలీస్ స్టేషన్లో అదృశ్యం కేసు నమోదై ఉండటంతో, సురక్షితంగా అక్కడి పోలీసులకు అప్పగించారు. హఫీజ్ బేగ్ ధైర్యసాహసాన్ని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామ వాసులు నందిగామ జీతయ్య కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .

# విద్యా హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటం కొనసాగుతుంది



**హుస్నాబాద్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని హుస్నాబాద్‌లోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం సమరశీల పోరాటాలు కొనసాగుతాయని సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు కొమ్ముల భాస్కర్ శ్వేతారణ పథకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థుల పాత్రను గుర్తు చేస్తూ, 1936 ఆగస్టు 12న లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిన చరిత్రను వివరించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడిన త్యాగాలను గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్య పరిరక్షణ, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతర పోరాటాలు సాగించిన ఏఐఎస్ఎఫ్, హాస్టళ్ల సమస్యల నుంచి ఓటుహక్కు ఉద్యమం వరకు అనేక విజయాలు సాధించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భరత్, నవీన్, అరుణ్, అశోక్, ప్రీతం, రాజేష్, గణేష్, స్వప్న, అరుణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఉత్సాహంగా తిరంగా ర్యాలీ




**హుస్నాబాద్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీజేపీ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగింది. మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని, ఆపరేషన్ సింధూర్ విజయంతో శత్రు శిబిరాలు ధ్వంసమయ్యాయని అన్నారు. దేశ సైనికుల ధైర్య సాహసాలను అవమానపరిచే వ్యాఖ్యలు కొందరి వక్రబుద్ధికి నిదర్శనమని విమర్శించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, మోదీ ధృఢ సంకల్పం, సైనికుల సాహసంతో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైందని, ఇది ఆత్మనిర్భర భారత్‌కు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచర్ల కుమారస్వామి, గోళ్లపెల్లి వీరాచారి, కర్ణకంటి నరేష్, బోడిగే వెంకటేష్, కాదాసు దీపికా, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, వడ్డేపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయికుమార్, వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే జీఎస్సార్, కలెక్టర్ పరిశీలన



**భూపాలపల్లి, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అకాల వర్షం కారణంగా భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, చికెన్‌పల్లి గ్రామం, గొల్లబుద్దారం పాఠశాలలో ఏర్పడిన సమస్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి 4వ అంతస్తు నిర్మాణం అసంపూర్ణంగా ఉండటంతో క్రింది అంతస్తులకు నీరు చేరిన ఘటనపై అధికారులతో సమావేశమై తక్షణమే పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రి వార్డుల్లో రోగులను పరామర్శించి, వైద్యం మెరుగుపరచాలని సూచించారు. చికెన్‌పల్లి గ్రామంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన బాధితులను కలసి, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. గొల్లబుద్దారం పాఠశాలలో వరద నీరు చేరిన ఘటనను పరిశీలించి, స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆర్ బి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్, విద్యాశాఖ, రహదారుల శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐసీఐసీఐ బ్యాంక్ యూటర్న్

## -కనీస నిల్వలపై నిర్ణయం వాపస్




**న్యూఢిల్లీ, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు– బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు– బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

## నియంత్రణ రేఖ వద్ద కాల్పులు.. భారత జవాను మృతి

**ఉరి ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జమ్మూకశ్మీర్‌లోని ఉరి సెక్టార్ సమీపంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. నియంత్రణ రేఖ వద్ద జరిగిన కాల్పుల్లో ఓ సైనికుడు మృతిచెందాడు. ఇండియా, పాక్ సైనిక దళాలు ఫైరింగ్‌కు దిగాయి. చొరబాటు యత్నాన్ని ఆపే సమయంలో ఈ ఘటన జరిగింది. ఆర్మీ వర్గాల ప్రకారం.. ఆగస్టు 12వ తేదీ రాత్రి కొందరు చొరబాటుకు ప్రయత్నించారు. అయితే రెగ్యులర్‌కు భిన్నంగా ఈ చొరబాటు సాగినట్లు చెబుతున్నారు. చొరబాటుదారులకు అండగా పాకిస్థాన్ ఆర్మీ ఫైరింగ్ జరిపినట్లు తెలుస్తోంది.పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌లు ఈ ప్రయత్నానికి సహకరించినట్లు స్పష్టమవుతోంది. చొరబాటు జరిగే సమయంలో.. ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో గాయపడ్డ జవాను ఆ తర్వాత ప్రాణాలు కోల్పోయాడు. అయితే వాతావరణం సరిగా లేకపోవడంతో..ఆ వెదర్‌లో చొరబాటుదారులు తప్పించుకున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత తొలిసారి పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడింది.

# హుస్నాబాద్‌లో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

## -యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు




**హుస్నాబాద్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా హుస్నాబాద్ పట్టణంలో మల్లె చెట్టు చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని, విద్యార్థులు, యువతతో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. "డ్రగ్స్ క్షణకాల ఆనందాన్ని కలిగించవచ్చు, కానీ జీవితాన్ని నాశనం చేస్తుంది. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. పాశ్చాత్య దేశాలను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్య రోగాన్ని మన దేశానికి రాకుండా చూడాలి" అని మంత్రి పేర్కొన్నారు. "తాత్కాలిక ఆనందం శాశ్వత వినాశానికి దారి తీస్తుంది. డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం కనిపించిన చోట 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థులు, యువకులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పరేడ్ ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష




**కరీంనగర్, ఆగస్టు 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
78వ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పరేడ్ గ్రౌండ్స్‌లో సమీక్ష నిర్వహించారు. కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించి, సూచనలు చేశారు. "దేశభక్తిని ప్రతిబింబించేలా పరేడ్ ఉండాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి" అని కమిషనర్ ఆదేశించారు. సమీక్షలో అడిషనల్ డీసీపీ భీం రావు, ఏసీపీ విజయకుమార్, ఆర్ఐలు రజినీకాంత్, జానీమియ తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గం

-విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలి
-ఎఫెక్ట్ చిల్డ్రన్స్ మరియు హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలకు ఎల్లప్పుడూ లోడీ సాంఘిక సేవా సంస్థ అండగా ఉంటుంది
-లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి




**వరంగల్, ఆగస్టు 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని, పేదరికం నుంచి బయట పడాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. బుధవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 మంది ఎఫెక్ట్ చిల్డ్రన్స్ మరియు హెచ్ఐవితో జీవిస్తున్న కుటుంబాలలోని పాజిటివ్ పిల్లలు 150 మందికి న్యూట్రిషన్ తో పాటు ఎడ్యుకేషనల్ సపోర్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి హాజరై విద్యార్థులకు న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ సపోర్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లోడి సాంఘిక సేవా సంస్థ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో సవాళ్లను స్వీకరించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతిగదుల్లోనే నిర్మాణమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలన్నారు.అదేవిదంగా సామాజిక మాధ్యమాలలో మంచిని గ్రహించి చెడును వదిలేయాలని ఉత్తమ పౌరులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్, కార్యకర్తలు శిరీష అనిత లు మానిటరింగ్ చేశారు.

# రూ.3 లక్షల కోట్లతో గూగుల్ క్రోమ్ కొంటాం..

## -పర్‌ప్లెక్సిటీ సంచలన ఆఫర్

**హైదరాబాద్ ఆగస్టు 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
టెక్ ప్రపంచంలో ఓ సంచలన పరిణామం చోటుచేసుకుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన వెబ్ బ్రౌజర్ గూగుల్ క్రోమ్‌ను కొనుగోలు చేసేందుకు కృత్రిమ మేధ (ఏఐ) స్టార్టప్ పర్‌ప్లెక్సిటీ ముందుకొచ్చింది. భారత సంతతికి చెందిన అరవింద్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ సంస్థ, క్రోమ్ కోసం ఏకంగా 34.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 3.02 లక్షల కోట్లు) ఆఫర్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గూగుల్ సంస్థ ప్రస్తుతం అమెరికా ప్రభుత్వ యాంటీ-ట్రస్ట్ ఆరోపణల కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. బ్రౌజర్ మార్కెట్‌లో గుత్తాధిపత్యాన్ని అడ్డుకునేందుకు క్రోమ్‌ను




విక్రయించాలని అమెరికా న్యాయ విభాగం సూచిస్తున్న తరుణంలో, పర్‌ప్లెక్సిటీ ఈ భారీ ఆఫర్‌తో రంగంలోకి దిగింది. తమ కంపెనీ విలువ కంటే దాదాపు రెట్టింపు మొత్తాన్ని ఆఫర్ చేయడం ఈ స్టార్టప్ సాహసాన్ని తెలియజేస్తోంది. ఈ ఒప్పందానికి అవసరమైన నిధులను బయటి పెట్టుబడిదారుల ద్వారా సమీకరించనున్నట్లు పర్‌ప్లెక్సిటీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ దిమిత్రి షెవెలెంకో వెల్లడించారు. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం, పలువురు ఇన్వెస్టర్లు ఈ డీల్‌కు పూర్తి ఆర్థిక సహాయం అందించేందుకు ఇప్పటికే అంగీకరించారు. ఈ ఆఫర్‌ను ధ్రువీకరించిన పర్‌ప్లెక్సిటీ, ఒప్పందం విజయవంతమైతే క్రోమ్‌లో కొన్ని కీలక మార్పులు చేయబోమని స్పష్టం చేసింది. క్రోమ్ కోర్ ఇంజిన్ అయిన 'క్రోమియం'ను ఓపెన్ సోర్స్‌గానే కొనసాగిస్తామని, దాని అభివృద్ధికి ఏటా 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతామని హామీ ఇచ్చింది. ముఖ్యంగా, వినియోగదారుల ఆందోళనలను తొలగిస్తూ, బ్రౌజర్‌లో డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగుల్‌నే ఉంచుతామని, తమ సొంత పర్‌ప్లెక్సిటీ సెర్చ్‌ను డిఫాల్ట్‌గా మార్చబోమని స్పష్టం చేసింది. పర్‌ప్లెక్సిటీ ప్రస్తుతం ఏఐ ఆధారిత సెర్చ్ ఇంజిన్‌తో పాటు 'కామెట్' పేరుతో సొంత బ్రౌజర్‌ను కూడా అందిస్తోంది. 2026 నాటికి వందల కోట్ల యూజర్లను సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ సంస్థ, గూగుల్ క్రోమ్ కొనుగోలుతో ఆ లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని భావిస్తోంది.

# బిజినెస్

## ఈ బైక్‌కు మార్కెట్లో భారీ డిమాండ్..

### 780 కి.మీ రేంజ్.. నెలకు రూ.5 వేలతోనే కొనొచ్చు!



హెూండా ప్రసిద్ధ యునికార్న్ బైక్‌కు భారత మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది TVS Apache RTR 160, బజాజ్ పల్సర్ 150 వంటి బైక్‌లతో పోటీపడుతుంది. మీరు ఈ బైక్‌ను కొనాలని ప్లాన్ చేస్తుంటే పూర్తి చెల్లింపు చేసి కొనవలసిన అవసరం లేదు. మీరు EMI లో కూడా హెూండా యునికార్న్‌ను కొనుగోలు చేయవచ్చు. ఢిల్లీలో హెూండా యునికార్న్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1,20,751. మీరు ఢిల్లీలో కొనుగోలు చేస్తే ఈ బైక్ ఆన్-రోడ్ ధర దాదాపు రూ. 1.44 లక్షలు అవుతుంది. మీరు బైక్‌ను లోన్ మీద కొనుగోలు చేస్తే, మీరు రూ. 10,000 డౌన్ పేమెంట్ చెల్లించాలి. దీని తర్వాత మీరు రూ. 1.34 లక్షలు ఫైనాన్స్ చేయాల్సి ఉంటుంది. మీరు 9 శాతం వడ్డీ రేటుతో 3 సంవత్సరాల పాటు లోన్ తీసుకుంటే EMI దాదాపు రూ. 5,000 ఉంటుంది.

## మహిళలకు 'బంగారం' లాంటి వార్త.. భారీగా దిగొచ్చిన ధరలు.. తులం ఎంతంటే.?

ఇంట్లో శుభకార్యం ఏదొచ్చినా.. పండుగ ఏదైనా.. మహిళలకు బంగారం కొనాల్సిందే. ఈ మధ్యకాలంలో బంగారం ధరలు పైపైకి ఎగబాకుతున్నాయ్ తప్పితే.. కిందకు దిగిరావట్లేదు. ఇప్పటికే 24 క్యారెట్ల గోల్డ్ రేటు లక్ష దాటగా.. ఇప్పుడిప్పుడే బంగారం నేలచూపులు చూస్తోంది. గడిచిన ఐదు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా దిగి వస్తున్నాయి. 24 క్యారెట్ల గోల్డ్ రేటు సుమారు రూ. 1920 మేరకు తగ్గగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1760 మేరకు తగ్గింది. అటు స్థిరంగా కొనసాగుతోన్న వెండి ధరలు కూడా రెండు రోజుల నుంచి తగ్గుముఖం పట్టాయి. సుమారు రూ. 2100 మేరకు వెండి ధర దిగొచ్చింది. మరి దేశంలోని పలు నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..

**బంగారం ధరలు ఇలా..**

దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,540గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 93.090గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,390 కాగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,940గా కొనసాగుతోంది. ఇక హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,01,390గా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,940గా ఉంది.



**వెండి ధరలు ఇలా..**

దేశంలో వెండి ధరలు ప్రస్తుతం రూ. 2100 మేరకు తగ్గాయి. ప్రధాన నగరాల్లో ఇలా ఉన్నాయి. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబై, పూణేలో కేజీ వెండి ధర రూ. 1,14,900గా ఉంది. అలాగే హైదరాబాద్, కేరళ, చెన్నై, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,24,900గా కొనసాగుతోంది.

## బీమాను అందరికీ చేర్చడమే లక్ష్యం

**ఈ ఏడాది రెండంకెల వృద్ధి లక్ష్యం**
**ఎల్ఐసీ ఎండీ, సీఈఓ ఆర్ దొరైస్వామి వెల్లడి**

**న్యూఢిల్లీ :**
దేశంలో ప్రతీ ఒక్కరికీ జీవిత బీమాను చేర్చాలని నిర్దేశించుకున్నామని ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఎండీ, సీఈఓ ఆర్ దొరైస్వామి తెలిపారు. 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యంగా పెట్టుకున్నామని మంగళవారం ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దొరైస్వామి తెలిపారు. సెప్టెంబర్‌తో ముగియనున్న రెండో త్రైమాసికంలో పాలసీల విక్రయాల్లో మరింత వృద్ధి నమోదు కానుందన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రీమియంలో



రెండంకెల వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, నాన్-పార్టిసిపేటింగ్ ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి పాలసీ అమ్మకాల ప్రీమియం 9.45 శాతం వద్ధితో రూ.54,238 కోట్లకు చేరింది. ఇది 2024-25లో రూ.49,543 కోట్లుగా ఉంది. 2026 జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో కొత్త బిజినెస్ ప్రీమియం (ఎన్‌సీపీ)19.78 శాతం పెరిగి రూ.11,337 కోట్లకు చేరింది. 2026 మార్చి నాటికి ఐదారు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టాలని ఎల్ఐసీ లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా కృత్రిమ మేధా (ఏఐ)ను పాలసీ సేవలు, క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో ఉపయోగించుకోవాలని ఎల్ఐసి యోచిస్తోంది. గడిచిన జూన్ త్రైమాసికంలో ఎల్ఐసీ నికర లాభాలు 9.61 శాతం పెరిగి రూ.10,461 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం ప్రీమియం ఆదాయం 15.27 శాతం వృద్ధితో రూ.1.14 లక్షల కోట్లకు చేరింది

## 34 ఏళ్ల తర్వాత.. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్ నెగ్గిన వెస్టిండీస్

**ట్రినిడాడ్:**
పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్ ను వెస్టిండీస్ సొంతం చేసుకున్నది. మూడో వన్డేలో 202 రన్స్ భారీ తేడాతో విజయం నమోదు చేసింది. విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ ఆరు వికెట్లు తీసుకోగా, కెప్టెన్ శాయ్ హెూప్ అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. దీంతో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో విండీస్ కైవసం చేసుకున్నది. 1991 తర్వాత అంటే.. 34 ఏళ్ల తర్వాత పాక్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను విండీస్ గెలుచుకున్నది.మూడో వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 294 రన్స్ చేసింది. విండీస్ జట్టులో కెప్టెన్ హెూప్ 120 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, అయిదు సిక్సర్లు ఉన్నాయి. విండీస్ బ్యాటర్లలో రోస్టన్ ఛేజ్ 36, జస్టిన్ గ్రీవ్స్ 43 రన్స్ చేశారు. పాక్ బౌలర్లలో నసీమ్ షా, అబ్రార్ అహ్మద్ రెండేసి వికెట్లు తీసుకున్నారు. 295 టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడన్ సీల్స్ షాకిచ్చాడు. నిప్పులు చెరిగే వేగంతో అతను బంతులు విసిరాడు. దీంతో పాక్ బ్యాటర్లు తడబడ్డారు. కేవలం 92 పరుగులకే ఆ జట్టు ఆలౌటైంది. విండీస్ 42 ఓవర్లలో 184 రన్స్ చేసి ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ సమయంలో హెూప్, గ్రీవ్స్ భారీ షాట్లతో అలరించారు. ఆ ఇద్దరూ చివరి 8 ఓవర్లలో 110 రన్స్ చేశారు.వన్డేల్లో హెూప్ 18వ సెంచరీ నమోదు చేవాడు. అత్యధిక వన్డే సెంచరీలు చేసిన మూడవ విండీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్లలో క్రిస్ గేల్ 25, బ్రియాన్ లారా 19 ఉన్నారు.




# స్పోర్ట్స్

## 2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహించేందుకు భారత్ బిడ్..!

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఐవోసీ..!



2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి భారత ఒలింపిక్ సంఘం అధికారికంగా ఆమోదం తెలిపింది. 2030 కామన్వెల్త్ క్రీడలకు అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు బిడ్‌ను సిద్ధం చేస్తుండగా.. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి పోటీ నుంచి కెనడా తప్పుకోవడంతో భారత్‌కు అవకాశాలు పెరిగాయి. ఇప్పటికే ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్.. బిడ్ పత్రాలను ఈ నెల 31లోగా అందజేయాల్సి ఉంది. మెగా ఈవెంట్‌కు అయ్యే ఖర్చులన్నింటినీ భారత ప్రభుత్వమే భరిస్తుందని ఐవోసీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం ఐవోసీ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే మాట్లాడుతూ కామన్వెల్త్ క్రీడలకు సంబంధించి జనరల్ హౌస్ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. సన్నాహకాలను వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇటీవల కామన్వెల్త్ స్పోర్ట్ గేమ్స్ డైరెక్టర్ డారెన్ హాల్ నేతృత్వంలోని బృందం అహ్మదాబాద్‌లోని క్రీడా వేదికలను పరిశీలించడంతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతోనూ సమావేశమైన విషయం తెలిసిందే. మరోసారి ప్రతినిధి బృందం సైతం ఈ నెలలో పర్యటించనున్నది. ఈ నెల చివరలో కామన్వెల్త్ క్రీడల ప్రతినిధి బృందం అహ్మదాబాద్‌కు చేరుకుంటుందని భావిస్తున్నారు. నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ క్రీడల జనరల్ అసెంబ్లీ ఆతిథ్య దేశాన్ని నిర్ణయిస్తుంది. వచ్చే ఏడాది గ్లాస్గో వేదికగా జరుగనున్న క్రీడల తరహాలో కాకుండా.. 2030 పూర్తిస్థాయిలో క్రీడలను నిర్వహించనున్నట్లు ఐవోసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రోహిత్ రాజ్‌పాల్ పేర్కొన్నారు. షూటింగ్, ఆర్చరీ, రెజ్లింగ్ తదితర క్రీడలతోప ఆటు కబడ్డీ, ఖోఖో పోటీలను సైతం ఈ క్రీడల్లో చేర్చాలని యోచిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భారత్ గతంలోనూ కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. 2010లో ఢిల్లీ వేదికగా విజయవంతంగా నిర్వహించింది.

## చిక్కుల్లో సురేశ్ రైనా.. బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు రావాలని ఈడీ నోటీసులు..!

టీమిండియా మాజీ ప్లేయర్ సురేష్ రైనా చిక్కుల్లోపడ్డాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించి బుధవారం విచారణకు హాజరు కావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో అధికారులు ఆదేశించినట్లుగా పీటీఐ కథనం పేర్కొంది. మనీలాండరింగ్ నిరోధక చట్టంకింద కేంద్ర దర్యాప్తు సంస్థ అతని వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నది. 1xBet అనే యాప్‌కు సంబంధించిన అక్రమ బెట్టింగ్ కేసులో విచారణ కోసం ఆగస్టు 13న ఏజెన్సీ ముందు హాజరు కావాలని రైనాను కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. యాప్‌కు సంబంధించిన ప్రకటనల్లో సురేశ్ రైనా కనిపించాడు.అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీ మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలున్నాయి. సురేశ్ రైనా టీమిండియా మాజీ ప్లేయర్. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 322 అంతర్జాతీయ మ్యాచులు ఆడి దాదాపు 8వేల పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన తొలి భారతీయ క్రికెటర్ రైనా. ఐపీఎల్‌లోనూ సీఎస్‌కే తరఫున ఆడాడు. ఐపీఎల్ రైనా కెరీర్ అద్భుతంగా ఉంది. 205 మ్యాచ్‌ల్లో 5,528 పరుగులు చేశాడు. నాలుగు సార్లు సీఎస్‌కేను చాంపియన్‌గా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించాడు.

